బీజేపీకి 200 సీట్లు కష్టమే!

ఉత్తరాది రాష్ట్రాల్లో కమలానికి ఎదురుగాలి

మహారాష్ట్ర, బీహార్‌లో ఎన్డీయే అస్తవ్యస్తం

- దక్షిణాదిలో 2019కి మించి పరాభవం
- కర్ణాటకలో కూటమిపై 'ప్రజ్వల్' బాంబు
- దేశవ్యాప్త ప్రభావం చూపనున్న 'రాజకీయ' అరెస్ట్‌లు
- బీజేపీ అంతర్గత సర్వేల్లోనూ ఇదే ఫలితం
- పరువు దక్కించుకునేందుకే '400 పార్' నినాదం
- రెండు దశల పోలింగ్ తర్వాత నినాదం పక్కకు

బీజేపీకి 370 సీట్లు, 400 సీట్లు గోవిందా. ఈసారి 200 సీట్లు కూడా దాటవు.
– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

బీజేపీకి 200 సీట్లు కూడా రావు. నకిలీ సర్వేలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. వాటిని పట్టించుకోకండి
– టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ

క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ మాదిరిగా ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నారు. ఈవీఎంలు, ఫిక్సింగ్ లేకపోతే 180 సీట్లు కూడా రావు
– రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా రైతులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలు మోదీ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయి. ఈసారి 180 సీట్లు దాటవు
– ప్రియాంకాగాంధీ

2019 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 'బీజేపీ అబ్ కి బార్ 75 పార్' అంటూ గప్పాలు కొట్టింది. చివరికి 40 సీట్ల దగ్గరే ఆగిపోయింది. ఈసారి కూడా 400 సీట్లు దాటుతామని చెప్పకుంటున్నా 200 సీట్లు కూడా రావు
– అభయ్ సింగ్ చౌతాలా, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ)

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): 'అబ్ కీ బార్.. 400 పార్'– ఇది లోక్‌సభ ఎన్నికల ప్రారంభానికి ముందు బీజేపీ హోరెత్తించిన నినాదం.రెండు దశల పోలింగ్ తర్వాత ఆ పార్టీ కనీసం ఆ పదం కూడా ఉచ్చరించడం లేదు. దీనిని బట్టే దేశంలో బీజేపీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. బీజేపీ చెప్పున్నట్టు 400 కాదు.. కనీసం 200 కూడా దాటవనేది ప్రతిపక్ష నేతలు,రాజకీయ విశ్లేషకుల అంచనా. 2014లో బీజేపీ 428 స్థానాల్లో పోటీచేసి 282 సీట్లు గెలుచుకున్నది. 2019లో 436 సీట్లలో పోటీ చేసి 303 సీట్లు సాధించింది. బీజేపీకి గట్టి పట్టున్న రాష్ట్రాల్లో 330 ఎంపీ సీట్లు ఉండగా, ఇందులో 300 సీట్లు అంటే దాదాపు 80% గత ఎన్నికల్లోనే ఆ పార్టీ ఖాతాలో చేరాయి. అక్కడ ఈసారి స్థానికంగా నెలకొన్న పరిస్థితులు బీజేపీకి ప్రతికూలంగా మారే అవకాశాలు ఉన్నాయని చెప్పున్నారు. బీజేపీని పెద్దగా పట్టించుకోని ఇతర రాష్ట్రాల్లో ఈసారి పెద్దగా మార్పు కనిపించడం లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో 2019లో వచ్చిన సీట్లు నిలబెట్టుకోవడమే కత్తిమీద సాముగా మారింది.

ఉత్తరాదిన ఎదురుగాలి..

తిరుగుబాటన ఈశాన్య రాష్ట్రాలు

- బీజేపీకి గట్టిపట్టున్న ఉత్తరాది రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్ వంటివి ప్రధానమైనవి. యూపీలో 80 సీట్లు ఉంటే, 2019లో ఆ పార్టీ ఏకంగా 62 స్థానాలు సాధించింది. ఈసారి రామ మందిర నిర్మాణంతో సీట్లు పెరుగుతాయని తొలుత బీజేపీ భావించినప్పటికీ, ఇప్పుడు ఆ వాతావరణం కనిపించడం లేదు. స్థానిక సమస్యలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
- గుజరాత్, మధ్యప్రదేశ్‌లో ఈసారి కలిసొచ్చేలా కనిపిస్తున్నా.. రాజస్థాన్‌లో కాంగ్రెస్ బలంగా ఉన్నది. రాజస్థాన్‌లో ఈసారి 15 సీట్ల వరకే పరిమితం కావొచ్చనే అంచనాలున్నాయి.
- మహారాష్ట్రలో ఏక్‌నాథ్ శిండే వ్యవహారం, అజిత్‌పవార్‌తో ఎన్సీపీలో చీలిక తేవడం వంటివి ప్రతికూలంగా మారనున్నాయి. పైగా వారికి పొత్తులో నాలుగైదు సీట్లు విదిల్చడం ఆగ్రహానికి దారి తీస్తున్నది. శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే ప్రభావం గట్టిగా ఉన్నదని, బీజేపీ సగం సీట్లు కోల్పోవచ్చనే అంచనాలున్నాయి.
- బీహార్‌లో నితీశ్‌కుమార్ ఇష్టం వచ్చినట్టు పొత్తులు పెట్టుకొని, ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుండటం పెద్ద మైనస్‌గా మారనున్నది.
- హర్యానాలో గతంలో 10కి 10 బీజేపీ గెలుచుకున్నది.ఈసారి మనోహర్‌లాల్ కట్టర్ ప్రభుత్వం అర్థంతరంగా రాజీనామా చేయడం, జేజేపీతో వివాదం వంటివి ప్రభావం చూపుతాయని అంటున్నారు.
- జార్ఖండ్‌లో గతంలో 14కు 11 సీట్లు బీజేపీ గెలుచుకున్నది. కానీ, ఈసారి ఆ రాష్ట్ర సీఎం హేమంత్‌సోరెన్‌ను అరెస్ట్ చేయడంతో బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, భారీగా ఎదురుదెబ్బ తప్పదని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. హేమంత్‌సోరెన్ అరెస్ట్ జార్ఖండ్‌కే పరిమితం కాదని.. దేశవ్యాప్తంగా ఎన్డీల ప్రాబల్యం ఉన్న రాష్ట్రాలన్నింటిలో బీజేపీకి ప్రతికూలంగా మారే అవకాశాలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.
- ఢిల్లీలో గత ఎన్నికల్లో బీజేపీ 7కి 7 గెలుచుకున్నది. కానీ, ఈసారి కేజ్రీవాల్ అరెస్ట్ తీవ్ర ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.
- అస్సాంలో గతంలో 14కు 9 సీట్లు బీజేపీకి వచ్చాయి. కానీ ఈసారి సీఏఏ ప్రభావం చూపుతుందని, సీట్లు తగ్గుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
- ఉత్తరాదిలో పశ్చిమబెంగాల్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలు బీజేపీకి కొరకరాని కొయ్యగా ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఈసారి పెద్దగా మార్పేమీ ఉండకపోవచ్చని భావిస్తున్నారు.
- పంజాబ్‌లోనూ కేజ్రీవాల్ అరెస్ట్ ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు.
- ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్ అల్లర్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నదని, అక్కడ ఒకటిరెండుకు మించి రాకపోవచ్చనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

కొత్తగా కలిసొచ్చే అంశాలేమీ లేవు

గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు గెలుచుకోగా.. రాజీనామాలు, ఎంపీల మరణాలు, ఉప ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలతో 14 స్థానాలు కోల్పోయింది. ప్రస్తుతం ఆ పార్టీకి లోక్‌సభలో 289 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మోదీ చెప్పినదాని ప్రకారం సొంతంగా బీజేపీ 370 సీట్లు గెలుచుకోవాలంటే, 81 సీట్లు అదనంగా రావాలి. అందుకు బీజేపీకి రామమందిరం మినహా అనుకూల అంశాలేమీ కనిపించడం లేదు. ఇదే సమయంలో బీజేపీకి ప్రతికూలంగా మారే అంశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం, నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడి నడ్డి విరగడం, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, గిట్టుబాటు ధరకు హామీ లేకపోవడం, రైతు ఆత్మహత్యలు, ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం, డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడం, రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయితీలు తీర్చకుండా చోద్యం చూడటం, బీజేపీ పాలిత రాష్ట్రాలపై ప్రేమ, విద్యుత్తు సంస్కరణల పేరుతో ఉచిత విద్యుత్తుకు ఎగనామం పెట్టడం, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం, సెస్సులు పిండుకోవడం.. ఇలా అనేక వ్యతిరేక అంశాలు ఉన్నాయని చెప్పున్నారు. ఇక బీజేపీతో స్నేహం అంటేనే పార్టీలు భయపడే పరిస్థితి దాపురించింది. ఎన్డీయేలో చేరితే పార్టీ ఖతమైనట్టేనని అకాలీదళ్, శివసేన వంటివి ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి చిన్నాచితకా పార్టీలతో కూటమి ఏర్పాటు చేసింది. పేరుకు 23 పార్టీల కూటమి అయినా.. జేడీయూ, టీడీపీ, ఏక్‌నాథ్ శిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తప్ప మిగతా పార్టీలు కనీసం నాలుగైదు స్థానాల్లో కూడా పోటీ చేయలేని స్థాయిలో ఉన్నాయి.

అతి ప్రచారం.. మైండ్‌గేమ్

సాధారణంగా బీజేపీ అంటేనే 'అతి ప్రచారం' చేస్తుందని, 'మైండ్‌గేమ్' ఆడుతుందనే భావన ప్రజల్లో ఉన్నది. 2004లోనూ 'భారత్ వెలిగిపోతున్నది' అంటూ అతి ప్రచారం చేసి బొక్కబోర్లా పడిందని, ఈసారి కూడా అదే పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెప్పున్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ 56 ఇంచుల ఛాతీ వంటి నినాదాలు, చైనా, పాకిస్థాన్ వాదాలు తీసుకొచ్చి పబ్బం గడుపుకుంటున్నారని చెప్పున్నారు. ఈసారి ఆ ఎత్తుగడలు ఫలించే అవకాశాలు లేవని చెప్పున్నారు. రెండు దశల పోలింగ్ తర్వాత బీజేపీ అంతర్గత సర్వేల్లోనూ ఇదే తరహా ఫలితం వచ్చినట్టు వార్తలు వస్తున్నా యి. అందుకే మొదట్లో '400 సీట్లు' అంటూ ప్రచారం చేసిన బీజేపీ.. ఇప్పుడు గప్‌చుప్ అయ్యిందని చెప్పున్నారు. పైగా పూర్తిగా 'హిందుత్వ' అజెండాను ఎత్తుకొన్నారని గుర్తుచేస్తున్నారు.

దక్షిణాదిలో సవాల్

దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక మినహా మిగతావన్నీ బీజేపీకి కొరకరాని కొయ్యగా ఉన్నాయి. కర్ణాటకలో మొత్తం 28 సీట్లకుగానూ బీజేపీకి 2019లో 25 స్థానాలు గెలుచుకున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, ఎన్డీయే కూటమిపై 'సెక్స్ స్కామ్' పిడుగుపాటుగా మారనున్నది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో గతంలో మాదిరిగానే ఖాతా తెరువకపోవచ్చని అంటున్నారు. తెలంగాణలో సిట్టింగ్ స్థానాలు నిలబెట్టుకోవడానికే కష్టపడుతున్న పరిస్థితి. గతంలో దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి 30 సీట్లు రాగా.. ఈసారి సగానికి పడిపోవచ్చని భావిస్తున్నారు.

ఎన్‌సీపీహెచ్ రోగికి సురక్షిత ప్రసవం

- **రెయిన్‌బో, స్టార్ హాస్పిటల్స్ వైద్య బృందం ఘనత**

జూబ్లీహిల్స్, మే 1: ఎన్‌సీపీహెచ్ రోగికి సురక్షిత ప్రసవాన్ని అందించి రెయిన్‌బో, స్టార్ హాస్పిటల్స్ వైద్య బృందం తల్లీబిడ్డలను కాపాడింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ హాస్పిటల్‌లో నాన్–సిరోటిక్ పోర్టల్ హైపర్ టెన్షన్(ఎన్‌సీపీహెచ్)తో బాధపడుతున్న ముప్పై ఏండ్ల గర్భిణి రెయిన్‌బో హాస్పిటల్ క్లినిక్‌కు 17 వారాల గర్భంతో వచ్చింది. ఆమెకు ఆర్‌సీఎస్‌తో గ్రేడ్ 3 వేరిస్‌లు, విస్తరించిన ప్లీహము, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ (కేవలం 35,000) ఉన్నట్టు గుర్తించారు. ఇదివరకు అధిక రక్తస్రావం, స్పాంటేనియస్ అబార్షన్, ప్రీ మెచ్యూర్ డెలివరీ వంటి సంభావ్య సమస్యలను ఎదుర్కొంది. చివరికి కాన్పుకు దగ్గరపడే సమయానికి ఆమెకు సిజేరియన్ కూడా జరిగింది. రెయిన్‌బో, స్టార్ హాస్పిటల్స్‌కు చెందిన మల్టీ డిసిప్లినరీ వైద్య బృందం ఆమె ఆరోగ్యంపై అధ్యయనం చేసింది. అధిక రక్తస్రావం నివారించడానికి, చికిత్స సమయంలో.. ఆ తరువాత అనుకూలంగా మార్గనిర్దేశం చేసేందుకు వైద్యులు థ్రోంబోలాస్టోగ్రఫీ (టీఈజి)ని ఉపయోగించారు. దీంతో శస్త్రచికిత్స నుంచి తల్లి, బిడ్డ క్షేమంగా బయటపడ్డారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ హాస్పిటల్ కన్సల్టెంట్ హెపటాలజీ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఎన్‌సీపీహెచ్ రోగికి సురక్షిత ప్రసవాన్ని అందించడం ఖచ్చితమైన ప్రణాళిక, సమష్టి కృషితో సాధ్యమైందన్నారు. తల్లి, శిశువు క్షేమంగా ఉండడం సంతోషకరమన్నారు.

ఐఐటీ, నీట్‌పై ఉచిత గైడెన్స్

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై ఉచిత కెరీర్ గైడెన్స్ ఇవ్వనున్నట్టు మెటామైండ్ అకాడమీ చైర్మన్ ఏ మనోజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఐఐటీయన్స్, డాక్టర్లతో ప్రతి రోజు ఉచిత కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాల కొరకు దోమల్‌గూడ రామకృష్ణమఠం పక్కనున్న తమ అకాడమీలో సంప్రదించవచ్చన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మీ ప్రాంతపు రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నం. 06-2024
తేది: 30-04-2024

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం. 01, **టెండరు నం.** Engg-GTL-Bridges-1586, **పని వివరణ:** గుత్తి–వాడి సెక్షన్: వంతెన నం. 1198 DN, 1243DN, 1248 BDN, 1221DN, 1228 DN, 1230 DN, 1247DN, 1180DN, 1186DN, 1187DN కొరకు PSC స్లాబ్స్ (పోస్ట్ టెన్షన్డ్)తో RSC స్లాబ్స్ మరియు వంతెన నం. 1115UP కొరకు RCC బాక్స్‌తో STC యొక్క రీప్లేస్‌మెంట్. **ప్రకటిత విలువ:** రూ.5,55,56,883.42 పై. **బయానా:** రూ. 4,27,800.00 పై.

క్ర.సం. 02, **టెండరు నం.** Engg-GTL-Coord-1587, **పని వివరణ:** గుంతకల్–రైల్వే కమ్యూనిటీ హాల్ మరియు వైట్ హౌస్‌కు రెనోవేషన్స్. **ప్రకటిత విలువ:** రూ.1,69,71,606.34 పై. **బయానా:** రూ. 2,34,900.00 పై.

క్ర.సం. 03, **టెండరు నం.** Engg-GTL-Coord-1588, **పని వివరణ:** గుంతకల్–DRM ఆఫీస్‌లో రూఫ్ లీకేజీలకు మరమ్మతులు, రూఫ్ యొక్క రీగ్రేడింగ్, బ్రాంచ్ ఆఫీసర్స్ ఛాంబర్స్ & అన్ని టాయిలెట్స్ బ్లాక్స్‌కు రెనోవేషన్. **ప్రకటిత విలువ:** రూ.1,18,44,181.81 పై. **బయానా:** రూ. 2,09,200.00 పై.

క్ర.సం. 04, **టెండరు నం.** Engg-GTL-West-1589, **పని వివరణ: SW-I:** CRS/TPTY-రైల్వే బోర్డ్ సూచనలు పాటిస్తూ స్ప్రింగ్ షాప్‌లో ఎక్స్‌లెన్స్ సెంటర్ నెలకొల్పుట కొరకు నిర్వహణ సదుపాయాలు. SW-II: CRS/TPTY- పవర్ కార్స్(LHB స్టాక్) మరియు ఆల్టర్‌నేటర్స్ యొక్క డీజిల్ జనరేటర్ సెట్ కొరకు నిర్వహణ సదుపాయాలు. **ప్రకటిత విలువ:** రూ.3,74,69,622.17 పై. **బయానా:** రూ. 3,37,400.00 పై.

క్ర.సం. 05, **టెండరు నం.** Engg-GTL-South-1590, **పని వివరణ: SW-I:** GDR-RU సెక్షన్ – రేణిగుంట, వెంకటాద్రి, శ్రీకాళహస్తి స్టేషన్ల వద్ద 24/26/LBH కోచ్‌ల నిలుపుదలకు ప్రతిపాదిత PFల విస్తరణ. **SW-II:** రేణిగుంట వద్ద ఎయిర్ కంప్రెసర్, రేక్ టెస్ట్ రిగ్ మరియు VVN ల నిర్వహణ ఎక్విప్‌మెంట్స్/స్పేర్స్ కొరకు రూములు ఏర్పాటు చేయుట. **ప్రకటిత విలువ:** రూ.1,44,74,182.32 పై. **బయానా:** రూ. 2,22,400.00 పై.

క్ర.సం.6 టెండరు నం. Engg-GTL-North-1591, **పని వివరణ:** SR. DEN/NORTH/ GTL అధికార పరిధిలో **SW-I:** (NSG-2 to NSG-5) 07 స్టేషన్ల వద్ద టాకెల్ టైల్స్ ఏర్పాటు. **SW-II:** 23 స్టేషన్ల వద్ద ఇంటర్ ప్లాట్‌ఫారం పాత్‌వేస్ ఏర్పాటు. (స్టేషన్ల జాబితా అనుబంధంలో ఉన్నది). **ప్రకటిత విలువ:** రూ. 2,75,82,103.62 పై, **బయానా:** రూ. 2,87,900.00 పై

క్ర.సం.7 టెండరు నం. Engg-GTL-South-1592 **పని వివరణ:** YA-NDL సెక్షన్: యర్రగుంట్ల–ప్రొద్దుటూర్ స్టేషన్ల మధ్య రైల్వే కి.మీ. 111/9–10 వద్ద లెవెల్ క్రాసింగ్ నం. 18 యొక్క తొలగింపు మరియు యర్రగుంట్ల – ప్రొద్దుటూరు స్టేషన్ల మధ్య రైల్వే కి.మీ. 111/5–6 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జ్ నం. 477 ద్వారా ట్రాఫిక్ మళ్ళింపు. **ప్రకటిత విలువ:** రూ. 1,27,66,281.20పై, **బయానా:** రూ. 2,13,800.00 పై

క్ర.సం.8 టెండరు నం. Engg-GTL-South-1593, **పని వివరణ:** గుంతకల్ డివిజన్–DEN/South/GTL అధికార పరిధిలో LC రోడ్ సర్వేస్, గేట్ లాడ్జీలు, టాయిలెట్లు, బారికేడింగ్ హైట్ గేజ్‌లు మరియు ఇండికేటర్ బోర్డులు మొ. వాటికి మెరుగుదల పనులు. **ప్రకటిత విలువ:** రూ. 2,51,65,501.51పై, **బయానా:** రూ. 2,75,800.00 పై

క్ర.సం.9 టెండరు నం. Engg-GTL-Coord-1594, **పని వివరణ:** RU-GY, GY-WD & BAY-GTL సెక్షన్లు–పాత కొత్త చెరువు (PLU), చేగుంట (CGTA), బంతనహాళ్ (BLL), నందలూరు (NRE) & కలమళ్ళ (KMH) స్టేషన్ల వద్ద లాంగర్ లూప్‌లైన్ ఏర్పాటు. **ప్రకటిత విలువ:** రూ. 12,10,12,300.52పై, **బయానా:** రూ. 7,55,100.00 పై

ముగింపు తేది మరియు సమయం : 27.05.2024న 15.00 గం.వరకు.

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును

డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంతకల్

PUB/0404

టెండరు నోటీసు నం. CRS-E-08-24-25

దిగువ తెలిపిన టెండరు నం.కు సంబంధించి, దిగువ తెలిపిన ప్రకారం ముగింపు తేది 15.00 గం.వరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **ADEE/CRS/TPTY** వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేది, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. ఏదైనా అందిన అట్టి మాన్యువల్ ఆఫరు పరిశీలించబడదు.

క్ర.సం.1 టెండరు నం. CRS-E-08-24-25, **పని వివరణ:** CRS/TPTY అధికార పరిధిలో పాత, కాలం చెల్లిన రైల్వే క్వార్టర్లు 53 యూనిట్లు (టైప్-I/II-50 యూనిట్లు మరియు టైప్–III-03 యూనిట్లు)లో రీవైరింగ్. **సుమారు వ్యయం:** రూ. 51,68,607/– **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,03,400/–, **పూర్తిచేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 20.05.2024న 15.00 గం.వరకు.

వెబ్‌సైట్ వివరాలు **www.ireps.gov.in** టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ప్రదేశం: అసిస్టెంట్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

అసిస్టెంట్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CRS, తిరుపతి

టెండరు నం. GTL-EM-05-2024-25
తేది: 01.05.2024

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం. GTL-EM-05-2024-25, **పని పేరు: గుంతకల్ డివిజన్:** 1. గుంతకల్ రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం 6–7పై COP గట్టర్స్, గాల్వాల్యూమ్ షీట్ రూఫింగ్, CO యొక్క డౌన్ వాటర్ పైప్స్, ఐసోలేటెడ్ లొకేషన్ వద్ద ప్లాట్‌ఫారం ఫ్లోరింగ్, అన్ని ప్లాట్‌ఫారాలపై రూఫ్‌కి సంబంధించి మరియు శానిటరీ ఫిక్స్చర్స్‌కు మరమ్మతులు–విద్యుత్ సౌకర్యాలు. 2. స్పోర్ట్స్ పెవిలియన్ గ్రౌండ్ వద్ద జిమ్ రూం, ఎంట్రన్స్ ఆర్చ్‌కు మరమ్మతులు, హార్టికల్చర్ అభివృద్ధి, లోలెవెల్ ఏరియా వద్ద లాన్సు/ చెట్లకు, క్రికెట్ నెట్ ప్రాక్టిస్, వాలీబాల్, లాంగ్ జంప్‌కు నీటి సరఫరా సౌకర్యాలు మరియు మోరం ఫిల్లింగ్ మొ.వి.–విద్యుత్ సౌకర్యాలు. 3. గుంతకల్ ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లో డార్మిటరీలోని రూఫ్ లీకేజీలు, టాయిలెట్లు ఫ్లోరింగ్‌కు మరమ్మతులు మరియు డ్రైనేజ్ సౌకర్యాలతోపాటు EWC వంటి శానిటరీ స్థాపనల రీప్లేస్‌మెంట్ మొ.వి.–విద్యుత్ సౌకర్యాలు. 4. గుంతకల్‌లో స్టాఫ్ క్వార్టర్స్‌కు మరమ్మతులు మరియు రైల్వే కాలనీలలో డ్రైనేజీ సౌకర్యాలు మరియు సర్వీస్ భవనాలకు మరమ్మతులు–విద్యుత్ సౌకర్యాలు. 5. DRM ఆఫీస్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్ మరియు ఆఫీస్ క్వార్టర్స్ వద్ద గార్డెన్స్ అభివృద్ధికి విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు– విద్యుత్ సౌకర్యాలు. 6. గుంతకల్ వద్ద TTE రెస్ట్ హౌస్‌లలో ఎయిర్ కండీషనింగ్ సౌకర్యం ఏర్పాటు. 7. డివిజినల్ రైల్వే హాస్పిటల్‌లో ప్రస్తుతమున్న టాయిలెట్లు సూపర్‌వైజర్ కొరకు ప్రత్యేక వార్డులు, ఆక్సిజన్ ప్లాంట్‌లకు వెళ్లే అప్రోచ్ రోడ్ మెరుగుపరచుట మొ.వి.– విద్యుత్ సౌకర్యాలు. **సుమారు విలువ:** రూ. 1,33,34,866.56/–, **బయానా:** రూ. 2,16,700/–

ముగింపు తేది మరియు సమయం: 22.05.2024న 15.00 గం. వరకు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కండి. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.
గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్ వేయుటకు, టెండరుదారు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M), సికింద్రాబాద్

PUB/0405

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. SCR-BZA-SnT-E01, E02-OT-24-25
తేది: 30-04-2024

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పని కొరకు **24-05-2024 తేదీన 15.30 గంటల వరకు** ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 01, **టెండరు నం. & తేది:** SCR-BZA-SnT-E01-OT-24-25, తేది: 30-04-2024. **పనిపేరు:** విజయవాడ డివిజన్: దిగువ వాటికి సంబంధించి S&T పనులు: 1) DEN/ Central/BZA సెక్షన్‌లో TTR(TWS+WCM SC)-25 సెట్లు, TTR (DS)-18 సెట్లు, 2) విజయవాడ డివిజన్: Sr. DEN/North/BZA సెక్షన్‌లో TTR (TWS)-7 సెట్లు, TTR(FS+TWS+WCMSC)-12 సెట్లకు సంబంధించి S&T పనులు. 3) విజయవాడ డివిజన్: Sr. DEN/South/BZA సెక్షన్‌లో TTR (TWS+ WCMSC)-18 సెట్లు, TTR(DS)-4 సెట్లుకు సంబంధించి S&T పనులు. 4) విజయవాడ డివిజన్: BZA-BVRM-NDD సెక్షన్ మధ్య TTRR (FS+TWS)-4 సెట్లు BZA యార్డ్, TTRR (FS+ TWS+ WCMSC)–8 సెట్లకు సంబంధించి S&T పనులు. **టెండరు విలువ:** రూ. 17401315.84, **బయానా:** రూ. 237000.00, ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే, **CTB:** రూ. లేదు, **పూర్తిచేయు కాలం:** 180 రోజులు.

క్ర.సం. 02, **టెండరు నం. & తేది:** SCR-BZA-SnT-E02-OT-24-25, తేది: 30-04-2024. **పనిపేరు:** విజయవాడ డివిజన్: దిగువ వాటికి సంబంధించి సిగ్నల్ అండ్ టెలికాం పనులు: 1) BZA-VSKP సెక్షన్–YLM-NASP స్టేషన్ల మధ్య కి.మీ. 725/2–4 వద్ద LC No. 476 స్థానంలో ప్రతిపాదిత RUB నిర్మాణం (ఓపెన్ కట్ మెథడ్ ద్వారా). 2) GDR-BZA సెక్షన్– ఎయిర్ పుషింగ్ మెథడ్ ద్వారా కావలి–శ్రీవెంకటేశ్వరపాలెం స్టేషన్ల మధ్య కి.మీ. 221/16–18 వద్ద LC No. 155 స్థానంలో ప్రతిపాదిత లిమిటెడ్ హైట్ సబ్ వే (LHS) నిర్మాణం. **టెండరు విలువ:** రూ. 8518028.35, **బయానా:** రూ. 170400.00, ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే, **CTB:** రూ. లేదు, **పూర్తిచేయు కాలం:** 180 రోజులు.

క్ర.సం. 01, **వివరణ:** ముగింపు తేది, సమయం: 24-05-2024న 15.30 గంటల వరకు.

కాగోరు టెండరుదారులు ఏదైనా టెండరుకు ఏవైనా మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ **"www.ireps.gov.in"** దర్శించాలని కోరడమైనది.

మా వెబ్‌సైట్ **"www.ireps.gov.in"**ను దర్శించండి

A0507

డివిజినల్ రైల్వే మేనేజర్ (S&T) విజయవాడ

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

సంగారెడ్డిలో బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు

- **మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే తనిఖీలు**
- **దాడులను ఖండించిన సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్**

పోతిరెడ్డిపల్లిలో వైస్‌చైర్మన్ లతా విజయేందర్‌రెడ్డి నివాసం వద్ద పహారా కాస్తున్న పోలీసులు

సంగారెడ్డి, మే 1(నమస్తే తెలంగాణ): ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు మొదలయ్యాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సంగారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మన్ లతా విజయేందర్ రెడ్డి నివాసంలో బుధవారం ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెండు బృందాలుగా వచ్చిన ఐటీ అధికారులు.. లతా విజయేందర్‌రెడ్డి నివాసం, ఆమె భర్త విజయేందర్‌రెడ్డికి చెందిన వ్యాపార కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. రాత్రి వరకు ఐటీ సోదాలు కొనసాగాయి. సంగారెడ్డిలోని పోతిరెడ్డ